## 5.3.2 Average No:of sports and cultural programs in which students of the institution participated during last five years

| Academic Year | No: of sports / cultural programs |
|---|---|
| 2022-2023 | 65 |
| 2021-2022 | 42 |
| 2020-2021 | 1 |
| 2019-2020 | 71 |
| 2018-2019 | 79 |

Total no: of awards during last five years = $\frac{65+42+1+71+79}{5}$ – 51.6%

CHIRALA ENGINEERING COLLEGE ★ CHIRALA ★

Principal
PRINCIPAL
CHIRALA ENGINEERING COLLEGE
CHIRALA.

**CHIRALA ENGINEERING COLLEGE**

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

# సీఈసీలో బాలికల ఆటల పోటీలు

**విశాలాంధ్ర-చీరాల :** క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించి ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడతాయని కోక విజయలక్ష్మి అన్నారు. చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా బాలికలకు ఇంట్రమొరల్స్ షటిల్, బ్యాండ్మింటన్ పోటీలను పుల్లెల గోపిచంద్ ఇండోర్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోక విజయలక్ష్మి మాట్లాదుతూ ఈ టోర్నిలో 24 జట్లు పాల్గొనగా హర్షిత, థెరిసా, ప్రథమ బహుమతి సాధించారని,రెండవ బహుమతి తేజ, బ్యాల రాణి,జట్టు కైవసం చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల గ్రూప్ ఆఫ్ కాలేజీ సీఈఓ వలివేటి మురళీకృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాదర్, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ వేణుబాబు, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కృష్ణ బాబు,పీడీ శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

## విద్యార్థుల పట్ల సీఈసీ యాజమాన్యం చూపే శ్రద్ధ ప్రశంసనీయ



- ప్రముఖ నృత్య కళాకా
కోకా.విజయలక్ష్మి
- ఇంట్రా మోరల్స్ షటిల్
బాడ్మింటన్ పోటీల
విజేతలకు బహుమతు
ప్రధానం

**చీరాల(ఒంగోలు) :** విద్యార్థుల పట్ల సీఈసీ యాజమాన్యం చూపే శ్రద్ధ ప్రశంసనీయమని, విద్యలోనే కాదు,అన్ని రంగాల్లో రాణిస్తామం

అన్నారు. సీఈసీ డిప్లమా బాలికలకు పుల్లెల గోపీచంద్ ఇండోర్ క్లబ్ ఆధ్వర్యంలో,ఇంట్రా మోరల్స్ షటిల్ బాడ్మింటన్ పోటీలు జరిగాయి.

విజేతలకు బహుమతులు ప్రధ
చేశారు విద్యార్థినులకు పో
నిర్వహించి వారిని క్రీడల్లో రా
చేలా ప్రోత్సహి స్తున్నంద
కళాశాల యాజమాన్యాన్ని
అభినందించారు. చీరాల గ్ర
ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ సీ
వలివేటి మురళీకృష్ణ, ఇంజనీ
కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.గ





టూ చీరాల ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులు ఇప్పటికే అనేకసార్లు నిరూపించుకొని, కళాశాల

టోర్నమెంట్లో 24 జట్లు పాల్గొనగా, ప్రథమ బహుమతిని పి.హర్షిత, టి.థెరిస్సాల జట్టు, ద్వితీయబహుమతిని పి.తేజ, సిహెచ్.బ్యూలా

ధర్, డిప్లమోకళాశాల ప్రిన్సి
వై.వేణుబాబు, స్పోర్ట్స్ కోఆర్డినే
కృష్ణబాబు, పి.డి.శ్రీని వాసరావ
విజేతలను అభినందించారు

## ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

**చీరాల,మార్చి18(ప్రభన్యూస్):** చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి.విద్యార్థిని,విద్యార్థులు రంగు రంగుల వస్త్రధారణ ధరించి ఆటపాటలతో నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ తేళ్ల అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి ఉన్నత స్థాయికి ఎదిగి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు.సిఇఓ వలివేటి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంచే వేడుకలకు కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడు తమ ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో పాలిటెక్నిక్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సీతా మహాలక్ష్మి,వివిధ విభాగాధిపతులు,విద్యార్థులు ఉన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

## సాక్షి ప్రీమియర్ క్రికెట్ పోటీల్లో సీఈసీ ప్రతిభ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: సాక్షి ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్‌లో చీరాల ఇంజనీరింగ్ కళాశాల (సీఈసీ) విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. జిల్లా స్థాయిలో ఒంగోలులో నిర్వహించిన సాక్షి ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రత్యర్థి జట్టు అయిన మాగుంట సుబ్బరామిరెడ్డి కళాశాల మీద తలపడి 3 పరుగుల తేడాతో విజయం సాధించిన ట్రోఫీని కైవసం చేసుకున్నట్లు సీఈసీ విద్యా సంస్థల సీఈవో వలివేటి మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభను



చాటి ట్రోఫీని కైవసం చేసుకుని, జిల్లా స్థాయి గుర్తింపును మెరుగుపరిచిన విద్యార్థులను సీఈవోతో ఇంచార్జి ప్రిన్సిపాల్ వేణుబాబుతో పాటు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## నైపుణ్యాత పెంపొందించుకోవాలి

చీరాల, మేజర్ న్యూస్: విద్యార్థులు విద్యలో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే ఉద్యోగ అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని ప్రిన్సిపాల్ పి రవికుమార్ సూచించారు. డిప్లమో డే సందర్భంగా మంగళవారం స్థానిక చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవికుమార్



మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు విద్యను పూర్తి చేసుకుని ఉద్యోగ వేట కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చు కోవాలంటే నైపుణ్యం ఎంతో అవసరమని సూచించారు. చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. అనంతరం వివిధ క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతైన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వోడి ఆర్‌వి రమణయ్య, మణికంఠ, సీతా మమాలక్ష్మి, మోతీలాల్ నాయక్, అనూమ్య, పూర్ణిమ, రాజ్యలక్ష్మి, బషీరా, శ్రీకాంత్, సౌజన్య, కోటేశ్వరరావు, ధనలక్ష్మి, ప్రకాష్‌రాజ్ తదితరులున్నారు.

సూర్య | గురువారం 16 మార్చి 2023

# అంతర్జాతీయ ఖో ఖో పోటీలకు పంగులూరు క్రీడాకారుడు ఎంపిక

## - రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి

- ఏషియన్ గేమ్స్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్ కు ఎంపికైన శివనాగిరెడ్డి
- ఖో ఖో కర్మాగారం ఎస్ ఆర్ ఆర్ అకాడమీ పంగులూరు
- అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్న క్రీడాకారులు



పంగులూరు, మేజర్ న్యూస్: ఖోఖో కర్మాగారం పంగులూరు నుండి మరో వజ్రం అంతర్జాతీయ ఖోఖో పోటీలకు ఎంపికయ్యింది. ఖోఖో ద్రోణాచార్యుడు, అర్జునక్రమ కోచ్, రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి శిక్షణలో ఎన్నో రాష్ట్రీయ, జాతీయ ఖోఖో పోటీల్లో విజయ దుందుభి మోగించి అఖండ ఖ్యాతిని గడించి అంతర్జాతీయ ఖో ఖో పోటీలకు ఎంపికయ్యారు క్రీడాకారుడు అట్ల శివనాగిరెడ్డి. ఈనెల 20వ తేదీ నుండి, 24వ తేదీ వరకు, అస్సాం రాష్ట్రంలోని గౌహతి పట్టణంలో జరిగే, అంతర్జాతీయ ఖో ఖో పోటీలు నాల్గవ ఏషియన్ గేమ్స్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్ కు, భారతదేశం జట్టు తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ,పంగులూరులోని ఎస్ .ఆర్ .ఆర్ . ఖో ఖో అకాడమీ కి చెందిన, అట్ల శివనాగిరెడ్డి ఎంపికైనట్లు ఖో ఖో రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి బుధవారం తెలిపారు. ప్రస్తుతం ఈ క్రీడాకారుడు అస్సాం రాష్ట్రంలోని గౌహతి పట్టణంలో కోచింగ్ క్యాంపులో ఉన్నాడని తెలిపారు. 16 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొనే ఈ అంతర్జాతీయ నాలుగవ ఏషియన్ గేమ్స్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్ కు, పంగులూరు కు చెందిన ఎస్. ఆర్. ఆర్. అకాడమీ క్రీడాకారుడు ఎంపిక అవడం పట్ల గర్వంగా ఉందని సీతారామిరెడ్డి అన్నారు. ఈ క్రీడాకారుడు, గత పది సంవత్సరాల నుండి పంగులూరులోని ఎస్. ఆర్ .ఆర్ . ఖో ఖో అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, పంగులూరు లోని మాగుంట సుబ్బరామిరెడ్డి మరియు బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఇంకొల్లులోని డి ని ఆర్ ఎం డిగ్రీ కాలేజిలో డిగ్రీ, గుంటూరులో బిపిఈడి పూర్తి చేసి ప్రస్తుతం చీరాల ఇంజనీరింగ్ కాలేజిలో ఎంబిఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. చిన్నతనం నుండే ఖో ఖో క్రీడపై ఆసక్తి ఉన్న శివ నాగిరెడ్డి, పంగులూరులోని మాగుంట కాలేజిలో ఉన్న ఎస్.ఆర్.ఆర్. ఖో ఖో అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. శివ నాగిరెడ్డి తండ్రి రాఘవరెడ్డి ,తల్లి వెంకటేశ్వరమ్మ, వీరిది వ్యవసాయ కుటుంబం. వీరికి ఖో ఖో క్రీడపై ఉన్న ఆసక్తితో ,కుమారుడిని అప్పటి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాధించాడు .ఈ క్రీడా పోటీల్లో ఈ స్థాయికి ఎదగటానికి తన తల్లిదండ్రులు ప్రోత్సాహం, కోచ్ సీతారామిరెడ్డి, కాశీ విశ్వనాథరెడ్డి, జె .పాలు ఓ.ఎల్ .రెడ్డి శిక్షణ ,రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ బాచిన చెంచుగరటయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాదు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి ,పంగులూరు గ్రామ ప్రజలప్రోత్సాహం మరువలేని వని శివనాగిరెడ్డి తెలిపారు. సీతారామిరెడ్డి మాట్లాడుతూ, ఎస్. ఆర్. ఆర్ . ఖో ఖో అకాడమీకి గ్రామస్థుల సహకారం ,దాతల సహకారం ,ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు.

### - అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు

గతంలో ఇదే గ్రామము నుండి 1998లో భవనం కాశీ విశ్వనాథరెడ్డి శ్రీలంకలో జరిగిన అంతర్జాతీయ స్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొని, భారతదేశం తరఫున మన రాష్ట్రానికి బంగారు పతకం అందించాడన్నారు. అయన ప్రస్తుతం కనిగిరి మండలం, కంచర్ల వారి పల్లి ,జిల్లా పరిషత్ హై స్కూల్ లో వ్యాయామ ఉపాధ్యాయుడుగా ,జిల్లా ఖో ఖో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2016లో పాలకుర్తి శ్రీను ఢిల్లీలో జరిగిన రెండవ ఏషియన్ గేమ్స్ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని, బంగారు పతకంసాధించాడు. ఇతను ప్రస్తుతం స్పోర్ట్స్ కోటాలో, ఇండియన్ రైల్వేలో నాందేడ్ లో ఉద్యోగం చేస్తున్నాడని, 2018లో ఇంగ్లాండ్లో జరిగిన అంతర్జాతీయ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలలో పాల్గొని పి .శివారెడ్డి బంగారు







రంగాచార్యులు సహకారంతో, ఖో ఖో శిక్షణ కోసం పంగులూరు లోని సీతారామిరెడ్డి దగ్గరకు పంపి అకాడమీలో చేర్చారు. అప్పటినుండి సీతారామిరెడ్డి శిక్షణలో శిక్షణ పొంది ,ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు.

### - శివ నాగిరెడ్డికి పలు పోటీల్లో పతకాల వెల్లువ

ఈ క్రీడాకారుడు గత పది సంవత్సరాల నుండి ,మూడుసార్లు జూనియర్ జాతీయస్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి సిల్వర్ మెడల్ సాధించాడు. ఆరుసార్లు సీనియర్ జాతీయస్థాయి, రెండుసార్లు జాతీయ క్రీడల్లోనూ (నేషనల్ గేమ్స్), మూడుసార్లు సౌత్ జోన్ ఖో ఖో పోటీ లలోనూ పాల్గొన్నాడు, బంగారు ,వెండి, కాంస్య పతకాలను సాధించాడు.2023వ సంవత్సరం జనవరిలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ ఖో ఖో పోటీలు లో పాల్గొని, (జేఎన్టీయూ కాకినాడ) బంగారు పతకం సాధించి ,ఆ టోర్నమెంట్ లో శివనాగిరెడ్డి ఉత్తమ క్రీడాకారుడుగా ఎంపికయ్యాడు. 2022 ఆగస్టులో జరిగిన అల్టిమేట్ ప్రొ ఖో ఖో లీగ్ టోర్నమెంట్ ,సోని టీవీ ప్రసారం

పతకం సాధించి, ప్రస్తుతం ఇండియన్ పోస్టల్ లో క్రీడాకోటాలు ఉద్యోగం సాధించి, ఆదిలాబాద్ లో ఉన్నాడు. ఈ ముగ్గురు ఖో ఖో లో రాణించి పంగులూరు గ్రామం నుండి ,అంతర్జాతీయ స్థాయిలో ఆడి క్రీడాకోటాలో ఉద్యోగాలు సాధించారు. నాలుగో క్రీడాకారుడు అట్ల శివనాగిరెడ్డి పంగులూరు నుండే ,అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం గమనార్హం. పంగులూరు ఖో ఖో కర్మాగారం నుండి శివనాగిరెడ్డి ఎంపిక కావటం సంతోషకరమని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, పంగులూరు గ్రామ సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ ,జెడ్పిటిసి రాయిని ప్రమీల, ఎంపిటిసి నూతలపాటి రాములు, రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు బాధ్యులు చిలుకూరు వీరరాఘవయ్య, కరణం హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు రావూరి రమేష్ బాబు అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ అవకాశం కల్పించిన (కె కె ఎఫ్ ఐ) ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి ఎంఎస్ త్యాగి, అధ్యక్షులు సుధాన్షు మిట్టల్ కి సీతారామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాస్కరరావు, కాశీ

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

## ఆసియా ఖో ఖో జట్టుకు ఎంపికైన సీఈసీ విద్యార్థి శివనాగిరెడ్డి

శ్రీచక్ర, చీరాల



అసోంలో జరగనున్న ఆసియా ఖో ఖో టోర్నమెంటులో పాల్గొనే భారత జట్టుకు చీరాల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి అట్ల శివనాగిరెడ్డి ఎంపికయ్యారని కళాశాల యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న శివనాగిరెడ్డి ఈనెల 14నుంచి 18వరకు జరిగే శిక్షణ శిబిరంలో పాల్గొంటారు. అనంతరం 20నుంచి 23వరకు టోర్నమెంట్ జరుగుతుంది. ఇండియా జట్టుకు ఎంపికైన శివ నాగిరెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ పి.రవికుమార్, శ్రీనివాసరావు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

# మహిళ లేనిదే సమాజం లేదు

## సిఇసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రవికుమార్

శ్రీచక్ర, చీరాల



మహిళా దినోత్సవం సందర్భంగా హాజరైన మహిళామణులు

ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్సాహంగా జరిగాయి. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక కళాశాలలో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. మహిళా దినోత్సవ విశిష్టతను తెలిపే విధంగా డ్రాయింగ్ పోటీలను ఏర్పాటు చేశారు. అందులో మహిళల గొప్పదనం, త్యాగం, ధైర్యం తెలిపేలా విద్యార్థులు వేసిన చిత్ర లేఖనాలు ఆకట్టుకున్నాయి. మహిళల గొప్పతనాన్ని చాటేలా వారి ప్రతిభను పరిచయం చేసేలా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఆలోచింపచేశాయి. సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానా కార్యక్రమంలో మానసిక వికాస నిపుణులు పెర్లి సందీప్ మాట్లాడుతూ ఒత్తిడి సహజమైన ఈరోజుల్లో దానిని అధిగ మించటం అలవాటు చేసుకోవాలన్నారు. మనకి మంచే జరుగుతుందని నమ్మకం ఉండాలి. నమ్మకం లేక పోవటంతో వలనే ఆత్మ హత్యలు జరుగుతున్నాయి. మన సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవనీ వీటికి దూరమై పాశ్చాత్త సంస్కృతికి దగ్గరవుతున్నామనీ అందుకే ఈ పరిస్థితి వస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రవికుమార్ మాట్లాడుతూ మహిళ లేనిదే సమాజం లేదన్నారు. భారతీయ సమాజంలో మహిళకు ఎంతో గౌరవం ఉందన్నారు. ప్రతిరోజూ మహిళా దినోత్సవమేనన్నారు. ప్రతి విద్యార్థి అమ్మను గౌరవించలన్నారు. అపుడే సమాజం విలువలతో ఉంటుందన్నారు. ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఐఎంఏ కార్యదర్శి శ్రీకాంత్, సి ఎస్ ఈ హెచ్ ఓ డి సౌజన్య, గంగాభవాని, వివిధ విభాగాధిపతులు ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

## ఇంజనీరింగ్ కాలేజీలో మహిళా దినోత్సవం

**ప్రజాశక్తి-చీరాల**

ఉమెన్స్‌డే సెలబ్రేషన్స్ చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్సాహంగా జరిగాయి. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కళాశాలలో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. మహిళా దినోత్సవ విశిష్టతను తెలిపే విధంగా డ్రాయింగ్ పోటీలను ఏర్పాటు చేశారు. అందులో మహిళల గొప్పదనం, త్యాగం, ధైర్యం తెలిపేలా విద్యార్థులు వేసిన చిత్రలేఖనాలు ఆకట్టుకున్నాయి. మహిళల గొప్పతనాన్ని చాటేలా చేసిన కార్యక్రమంలో విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఆలోచింపచేశాయి. సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానం కార్యక్రమంలో మానసిక వికాస నిపుణులు పెర్లి సందీప్ మాట్లాడుతూ ఒత్తిడి సహజమైన ఈ రోజుల్లో దానిని అధిగమించటం అలవాటు చేసుకోవాలన్నారు. మనకు మంచే జరుగుతుందని నమ్మకం ఉండాలి. నమ్మకం లేకపోవటంతో వలనే ఆత్మహత్యలు జరుగుతున్నాయి. మన సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, వీటికి దూరమై పాశ్చాత్య సంస్కతికి దగ్గరవుతున్నామని, అందుకే ఈ పరిస్థితి వస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ మహిళ లేనిదే సమాజం లేదన్నారు. భారతీయ సమాజంలో మహిళకు ఎంతో గౌరవం ఉందన్నారు. ప్రతిరోజూ మహిళా దినోత్సవమేనన్నారు. ప్రతి విద్యార్థి అమ్మను గౌరవించలన్నారు.అపుడే సమాజం విలువలతో ఉంటుందన్నారు. ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఐఎంఎ కార్యదర్శి శ్రీకాంత్, సీఎస్ఇహెచ్ ఓడి సౌజన్య, గంగాభవాని, వివిధ విభాగాధిపతులు ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాల విద్యార్థులతో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీదేవి

ఈనాడు
epaper.eenadu.net


## ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం



ఎన్‌సీసీ క్యాడెట్లతో కళాశాల ప్రతినిధులు

**చీరాల అర్బన్, న్యూస్‌టుడే:** చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్‌సీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యుడు డాక్టరు పి.రవికుమార్ మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలతో సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సంతరించుకుని సమాజానికి స్ఫూర్తిగా నిలవాలన్నారు. మరో ముఖ్య అతిథి డాక్టరు సుభాషిణి మాట్లాడుతూ యువత ముఖ్యంగా సమాజంలో అవినీతిని అంతమొందించేందుకు కృషిచేయాలన్నారు. సుబేదార్ సంతోష్‌కుమార్, హవల్దార్ గాలయ్యలు మాట్లాడారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన క్యాడెట్లకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వివిధ విభాగాధిపతులు డాక్టరు బషీర్, డాక్టరు శ్రీకాంత్, డాక్టరు సౌజన్య డాక్టరు శ్రీనివాసరావు, ప్రకాష్‌రాజ్, ఏవో ఫణికుమార్, ఉపాధి అధికారి బాజీ షాహిద్, ఎన్‌సీసీ అధికారి హరీష్ ఉన్నారు.

సాక్షి


- ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం
- పలు రకాల ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు

**చీరాల అర్బన్/చీరాల:** సమాజానికి ఉపయోగపడే విధంగా సాంకేతికత ఉండాలని, అప్పుడే దానికి సార్థకత ఉంటుందని చీరాల ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ పి.రవికుమార్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం చీరాల ఇంజినీరింగ్ కాలేజీలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పోస్టర్ ప్రజెంటేషన్, పేపర్ ప్రజెంటేషన్, ప్రాజెక్టు ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఓడీలు షేక్ బషీర, శ్రీకాంత్, సౌజన్య, శ్రీని


Date: 01/03/2023, Edition: Bapatla(Chirala), Page: 9

Source : https://epaper.sakshi.com/

# సమాజానికి ఉపయోగంగా సాంకేతికత ఉండాలి



వేటపాలెం, ఫిబ్రవరి 28 (కోస్తా సమయం) : సమాజానికి ఉపయోగపడేవిధంగా సాంకేతికత ఉండాలని, ఇప్పుడే దానికి సార్ధకత అని చీరాల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రవికుమార్ తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పోస్టర్ ప్రజెంటేషన్, పేపర్ ప్రజెంటేషన్, ప్రాజెక్టు ఎక్సిబిషన్ వంటి కార్యక్రమాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి అవసరమైన నూతన అవిష్కరణల పట్ల అసక్తిని చూపాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వోడీలు డాక్టర్ షేక్ బషీర, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీనివాసరావు, ప్రకాష్ రాజ్, విద్యార్థులు, అచార్యులు, సహాయ అచార్యులు పాల్గొన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

సాక్షి

# యువ క్రీడాకారుల ప్రతిభకు 'సాక్షి' కృషి



విజేతలను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

చీరాల: యువ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు సాక్షి చేస్తున్న కృషి అభినందనీయమని చీరాల ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ పి.రవికుమార్ అన్నారు. సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు జూనియర్స్ విభాగంలో చీరాల ఇంజినీరింగ్ కాలేజీ పాలిటెక్నిక్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ నిబంధనలతో అనుభవం కలిగిన అంపైర్లతో నిర్వహించిన ఈ టోర్నమెంట్ యువ క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని చూపడానికి ఇది చక్కని వేదిక అన్నారు. సాక్షి ఆధ్వర్యంలో మరిన్ని ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. పీడీ కె.శ్రీనివాసరావు, మహాలక్ష్మి, మణికంఠ, రామకృష్ణ పాల్గొన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

ఈనాడు
epaper.eenadu.net

# ఖో కొడితే పతకమే


## జాతీయస్థాయిలో రాణిస్తున్న యువకులు


ఖోఖో మ్యాచ్

చీరాల, న్యూస్‌టుడే


**ఖో**ఖో అంటే చిరుతలా పరిగెత్తాలి. ప్రత్యర్థి ఆటగాడికి దొరకకుండా యుక్తితో తప్పించుకోవాలి. మానసిక సామర్థ్యం, శారీరక దృఢత్వం కలిసి ఉండాలి. అంత కఠినమైన క్రీడ. గ్రామీణస్థాయిలో ఎంతో గుర్తింపు పొందిన ఈ క్రీడకు ప్రభుత్వ పరంగా సరైన ఆదరణ లేదు. అయినా స్వశక్తితో ఎదిగి జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు ఇద్దరు చీరాల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు.

### ఉత్తమ డిఫెండర్.. శివనాగిరెడ్డి



**క**ర్లపాలెం మండలం శ్రీరాంనగర్‌కు చెందిన బత్తు శివనాగిరెడ్డి సీఈసీలో ఎంబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. యాజలి పాఠశాలలో చదువుతున్న రోజుల్లో ఖోఖోవైపు అడుగేశాడు. అనతికాలంలోనే ఆక్రీడలో గుర్తింపు పొందాడు. తరువాత జే పంగులూరు అకాడమీలో చేరి సీతారామిరెడ్డి వద్ద శిక్షణలో రాటుదేలాడు. అక్కడ నుంచి ఎదురులేని విజయాలు సాధిస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఆటగాడిగా గుర్తింపు పొందాడు. ఇప్పటివరకు రాష్ట్రస్థాయిలో 15 బంగారు, ఒక రజత, ఒక కాంస్య పతకాలు సొంతం చేసుకున్నాడు. అంతే కాదు సీనియర్ స్థాయిలో ఉత్తమ డిఫెండర్ అవార్డులు కైవసం చేసుకున్నాడు. 2014లో రాజస్థాన్‌లో జరిగిన జూనియర్ నేషనల్స్ పోటీలో, 2017లో కర్ణాటకలో, 2018లో కరీంనగర్‌లో జరిగిన సీనియర్ జాతీయ స్థాయి పోటీల్లో వరుసగా కాంస్య పతకాలు, ఎస్వీ యూనివర్సిటీలో జరిగిన దక్షిణ భారత విశ్వవిద్యాలయాల పోటీలో కాంస్యం సాధించాడు. 2018లో పుణెలో జరిగిన ఖేలో ఇండియాలో కాంస్యం, గుజరాత్‌లో జరిగిన జాతీయ క్రీడాపోటీల్లో (నేషనల్ గేమ్స్) ఆంధ్ర తరఫున బరిలోకి దిగాడు. అల్టిమేట్ ఖోఖో ప్రోలీగ్‌లో రాజస్థాన్ వారియర్స్ తరఫున ఆడుతున్నాడు. ఇటీవల జరిగిన దక్షిణ భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల పోటీల్లో జేఎన్‌టీయూ కాకినాడ జట్టును విజేతగా నిలపడంలో కీలకపాత్ర వహించటమే కాదు.. టోర్నీలో ఉత్తమ ఆటగాడిగా ఎంపికయ్యాడు. త్వరలో మీరట్‌లో జరగబోయే అఖిల భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల టోర్నీలో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిధ్యం వహించబోతున్నాడు. జాతీయస్థాయిలో క్రీడాకారుడిగా గుర్తింపు పొందినప్పటికీ ప్రభుత్వ పరంగా ఇప్పటికీ ఎటువంటి సాయం అందలేదు. సర్కారు గుర్తించి ఆర్థికసాయం అందజేస్తే రాష్ట్రానికి మరింత గుర్తింపు తీసుకొస్తానని చెబుతున్నాడీ క్రీడాకారుడు.

### జాతీయస్థాయిలో రాణిస్తూ..



**యా**జలికి చెందిన వి.ఏడుకొండలరెడ్డి సీఈసీలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సొంత గ్రామంలోని పాఠశాలలో రంగావాద్యుల ప్రోత్సాహంతో ఖోఖోలో ఓనమాలు దిద్దుకున్నాడు. తరువాత పంగులూరులోని ఖోఖో అకాడమీలో శిక్షణ పొందాడు. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో 30 టోర్నీలలో పాల్గొని 15 బంగారు పతకాలు సాధించాడు. మూడుసార్లు జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రా జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. గుజరాత్‌లో జరిగిన జాతీయ క్రీడా పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున బరిలోకి దిగి మంచి ప్రతిభ కనబరిచాడు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తరఫున దక్షిణ భారత విశ్వవిద్యాలయాల పోటీలలో బరిలోకి దిగి రజత పతకం సాధించి, అఖిల భారత విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొన్నాడు. ఇటీవల కాకినాడలో జరిగిన దక్షిణ భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల పోటీలో జట్టు బంగారు పతకం సాధించటంలో కీలకపాత్ర పోషించాడు. త్వరలో మీరట్‌లో జరగబోయే అఖిల భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల టోర్నీలో పాల్గొనబోతున్నాడు. ఆర్థిక ఇబ్బందులున్నా జే పంగులూరు ఖోఖో అకాడమీ శిక్షకుడు సీతారామిరెడ్డి ప్రోత్సాహంతో ముందుకెళుతున్నానని, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.

ఈనాడు

epaper.eenadu.net


## జాతీయస్థాయిలో రాణిస్తూ..



యాజలికి చెందిన **వి.ఏడుకొండలరెడ్డి** సీఈసీలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సొంత గ్రామంలోని పాఠశాలలో రంగాచార్యుల ప్రోద్బలంతో ఖోఖోలో ఓనమాలు దిద్దుకున్నాడు. తరువాత పంగులూరులోని ఖోఖో అకాడమీలో శిక్షణ పొందాడు. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో 30 టోర్నీలలో పాల్గొని 15 బంగారు పతకాలు సాధించాడు. మూడుసార్లు జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రా జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. గుజరాత్‌లో జరిగిన జాతీయ క్రీడా పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున బరిలోకి దిగి మంచి ప్రతిభ కనబరిచాడు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తరపున దక్షిణ భారత విశ్వవిద్యాలయాల పోటీలలో బరిలోకి దిగి రజత పతకం సాధించి, అఖిల భారత విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొన్నాడు. ఇటీవల కాకినాడలో జరిగిన దక్షిణ భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల పోటీలో జట్టు బంగారు పతకం సాధించటంలో కీలకపాత్ర పోషించాడు. త్వరలో మీరట్‌లో జరగబోయే అఖిల భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల టోర్నీలో పాల్గొనబోతున్నాడు. ఆర్థిక ఇబ్బందులున్నా జే పంగులూరు ఖోఖో అకాడమీ శిక్షకుడు సీతారామిరెడ్డి ప్రోత్సాహంతో ముందుకెళుతున్నానని, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాడు.


Date : 25/01/2023 EditionName : ANDHRA PRADESH ( BAPATLA ) PageNo :

# దక్షిణ భారత ఉత్తమ ఖోఖో ఆటగాడిగా సిఈసి విద్యార్థి

**ప్రజాశక్తి-చీరాల**

దక్షిణ భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల ఖోఖో టోర్నీలో ఉత్తమ ఆటగాడిగా చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎంపికయ్యారు. ఈనెల 9 నుంచి 12 వరకు జేఎన్టీయూ కే ఆధ్వర్యంలో కాకినాడలో దక్షిణ భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల ఖో ఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరిల నుంచి 78 జట్లు పాల్గొన్నాయి. జేఎన్టీయూకే తరఫున చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఏ శివారెడ్డి, వి ఏడుకొండలరెడ్డి ప్రాతినిధ్య వహించారు. తుది పోరులో జేఎన్టీయూకే జట్టు ఎఎన్ జట్లు తలపడ్డాయి. ఈ పోరులో చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన శివారెడ్డి, ఏడుకొండలురెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి జట్టును విజేతగా నిలపడంలో కీలక పాత్ర పోషించారు. ఈ టోర్నీ మొత్తానికి ఉత్తమ ఆటగాడిగా శివారెడ్డి ఎంపికయ్యారు. దక్షిణ భారతదేశ స్థాయిలో మొదటి స్థానం జేఎన్టీయూకే జట్టుకు రాగా ద్వితీయ స్థానం ఏఎన్యూ జట్టు, తృతీయ స్థానం మంగళూరు జట్టు, నాలుగో స్థానం దావణగెరి యూనివర్సిటీ జట్లు కైవసం చేసుకున్నాయి. ఫిబ్రవరిలో మీరట్‌లో జరిగే అఖిల భారత స్థాయి సాంకేతిక



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్

విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీల్లో దక్షిణ భారతదేశ నుంచి జెఎన్‌టియూ జట్టు పాల్గొం టుంది. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం క్రీడాకారులు ఏ శివారెడ్డి, వి ఏడుకొండలరెడ్డిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్, పిడి కే శ్రీనివాసరావు, ఎంబీఏ హెచ్ఓడి ప్రకాష్‌రాజు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, యాజ మాన్యం అభినందించారు. ప్రిన్సిపల్ రవికు మార్ మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ఇద్దరు ఆటగాళ్లు జేఎన్టీయూకే జట్టుకు ప్రాతి నిధ్యం వహించటం వీరిలో శివారెడ్డి దక్షిణ భారత దేశ స్థాయిలో ఉత్తమ ఆటగాడిగా నిలపడం గర్వకారణమని అన్నారు. క్రీడాకా రులు మాట్లాడుతూ కళాశాల అందించిన తోడ్ప టుతోనే తాము ఈ స్థాయికి వచ్చామని తెలిపారు.

3 | డెల్టా దర్బార్ | 12 - 1 - 2023 గురువారం

# సీఈసిలో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు







# సీఈసీలో సంక్రాంతి సంబరాలు

చీరాల, మేజర్ న్యూస్: స్థానిక చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సంక్రంతి సంబరాలను ఉత్సాహంగా ప్రిన్సిపాల్ పొగడదండ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి రవికుమార్ మాట్లాడుతూ సాంప్రదాయతకు ప్రతీకగా ప్రతి ఒక్కరూ జరుపుకునే అతి పెద్ద పండుగ సంక్రాంతి అని గుర్తు చేశారు. ముచ్చటగా ప్రతి ఇంట మూడు రోజుల



పాటు బోగి, సంక్రాంతి, కనుమలను జరుపుకోవటం పరిపాటిగా వస్తున్న ఆచారమని గుర్తు చేశారు. అనంతరం ముగ్గుల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూకే స్ట్రాంగ్ ఉమెన్‌గా సీఈసీ విద్యార్థిని అపర్ణ



విశాలాంధ్ర-వేటపాలెం : జేఎన్టీయూ కాకినాడ ఇంటర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ను చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన దుద్దు అపర్ణ సాధించింది. ఈనెల 7, 8 తేదీలలో రాజాం లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో 69 కేజీల విభాగంలో బరిలోకి దిగిన అపర్ణ యూనివర్సిటీ రికార్డును బద్దలు కొడుతూ మొత్తం 430 కేజీల బరువును ఎత్తి బంగారు పతకం సాధించడంతో పాటు స్ట్రాంగ్ ఉమెన్‌గా నిలిచింది. అంతేకాదు ఫిబ్రవరిలో అఖిలభారత విశ్వ విద్యాలయాల పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించింది. మంగళవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి. రవికుమార్ మాట్లాడుతూ ఎంతో కష్టమైన పవర్ లిఫ్టింగ్ లాంటి క్రీడల్లో బాలికలు రాణించటం అరుదైన విషయం అయితే అందులో అనేక రికార్డులు బద్దలు కొడుతూ స్ట్రాంగ్ ఉమెన్‌గా తమ కళాశాలకు చెందిన విద్యార్థిని అపర్ణ నిలవటం హర్షణీయమన్నారు. విద్యార్థినిలకు స్ఫూర్తినిచ్చేలా అపర్ణ సాధించిన విజయం ఆదర్శనీయమన్నారు. కళాశాల క్రీడాకారులకు తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా అపర్ణ బంగారు పతకం సాధించాలని ఆకాంక్షించారు. విజేత అపర్ణ మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు అందించిన సహకారంతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ హెచ్ఓడి డి జమీర, పిడి కే.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

విశాలాంధ్ర

## సీఈసీలో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు





విశాలాంధ్ర-చీరాల :

ముందస్తు సంక్రాంతి సంబరాలను చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి వచ్చి చేరారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సంక్రాంతి విశిష్టతను నేటి తరానికి అందించేలా సాగిన ఈ సంక్రాంతి సంబరాలలో మొదట సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. భోగి మంటలు వేసి భోగి యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని భోగిమంటలు చుట్టూ ఆనందోత్సాహంతో కేరింతలు ఆడారు. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వంటల పోటీలలో పాల్గొన్న మహిళలు సంక్రాంతి విశిష్టతను తెలిపేలా వివిధ రకాల పిండి వంటకాలను ప్రదర్శించారు. మహిళలకు మ్యూజికల్ చైర్స్, పురుషులకు టగ్ ఆఫ్ వార్, వంటి అనేక సాంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థినీ, విద్యార్థులతో పాటు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు ఈ కార్యక్రమానికే హైలెట్గా నిలిచి పండుగ శోభను కళ్ళ ముందు నిలబెట్టాయి. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ఎంతో ఉత్సాహభరితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం హర్షణీయమన్నారు. సాంప్రదాయాలు కను మరుగవుతున్న కాలంలో విద్యార్థులకు వాటి గొప్పతనాన్ని ఆవశ్యకతను తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతిరూపమని తెలిపారు. గ్రామీణుల వ్యవసాయ నేపథ్యంగా జరుపుకునే ఈ పండుగలో ఎన్నో విశిష్టతలు ఉన్నాయని చెప్పారు. నెగిటివ్ ఆలోచనలను భోగిమంటల్లో వేసి ఇకనుండి సానుకూల దృక్పథంలోకి వెళ్లాలంటూ ఈ పండుగ సూచిస్తుందని అన్నారు. సైన్స్ ప్రకారం చూసిన ఈ పండుగకు ఎంతో విశిష్టత ఉందని తెలిపారు. కనుమ కృతజ్ఞతల దినంగా జరుపుకుంటున్నారు. వీటిని నేటి తరానికి అందించాలని ఉద్దేశంతోనే విద్యార్థులను ఈ కార్యక్రమాలలో భాగస్వాములు చేస్తూ సంక్రాంతి సంబరాలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్‌లో సీఈసీ విద్యార్థిని ప్రతిభ

చీరాల, మేజర్ న్యూస్: జేయన్‌టీయూ కాకినాడ అంతర్ కళాశాల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అపర్ణ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ పి రవికుమార్ తెలిపారు. స్థానిక సీఈసీ కళాశాల ఆవరణలో



మంగళవారం ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అపర్ణకు కళాశాల యాజమాన్యం అదేశాల మేరకు ప్రిన్సిపాల్ పి రవికుమార్ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 7, 8 తేదీలలో రాజాంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో 69 కేజీల విభాగంలో దుడ్డు అపర్ణ విశ్వ విద్యాలయ రికార్డులను బద్దలు కొట్టిందన్నారు. ఈ పోటీల్లో దుడ్డు అపర్ణ మొత్తం 430 కేజీల బరువును ఎత్తి బంగారు పతకాన్ని సాధించడంతో పాటు స్ట్రాంగ్ ఉమెన్‌గా ప్రముఖుల ప్రసంశలు అందుకుందన్నారు. విద్యార్థినీలకు స్ఫూర్తిధాయకంగా దుడ్డు అపర్ణ ప్రదర్శించిన పలు ప్రధర్శలు ఆదర్శనీయంగా ఉండాలని సూచించారు. అనంతరం దుడ్డు అపర్ణకు ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఈసీ హెచ్‌ఓడి బషీర్, పిడి కె శ్రీనివాసరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)



# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

# క్రీడా పోటీల్లో చీరాల విద్యార్థుల సత్తా



**విశాలాంధ్ర–వేటపాలెం:** ప్రకాశం జిల్లా పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో చీరాల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. షటిల్ బ్యాట్మెంటన్‌లో జి.నాగ గణేష్, ఎం హరికృష్ణలు డబుల్స్ విభాగంలో మొదటి ప్లేస్, 400 మీటర్ల పరుగు పందెంలో కే.రవితేజ బంగారు పతకం, 200 మీటర్ల పరుగు పందెంలో బి.శ్రీచరణ్ రజత పతకం సాధించారు. ఫిబ్రవరిలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ కళాశాల పోటీలకు వీరు ఎంపికయ్యారు. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. క్రీడల వలన శారీరక, మానసిక వికాసం లభిస్తాయని తెలిపారు.ప్రణాళికాబద్ధంగా కష్టపడితే లక్ష్యాలను సులువుగా సాధించగలుగుతారని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా సత్తా చాటాలని ఆకాంక్షించారు. విజేతలను అభినందించారు. వ్యాయామధ్యాపకులు కే శ్రీనివాసరావు, అధ్యాపకులు రమణయ్య, సీతామహాలక్ష్మి, మని కుమార్, నాయక్ పాల్గొన్నారు.

ఈనాడు

epaper.eenadu.net


## కొండలెక్కడంలో ఔరా అనిపిస్తూ..



క్రమశిక్షణ, శారీరక శ్రమ అధికంగా ఉండే ఎన్‌సీసీలో బాలికలు రాణించటమే అరుదైతే అందులో సత్తాచాటి కొండలెక్కడం లాంటి కష్టమైన ఈవెంట్లలోనూ ప్రతిభ చూపుతోంది.. **ముదతా నాగమణి.** ఇంజినీరింగ్ విద్యార్థులు ఎన్‌సీసీలో చేరటమే అరుదు. బాలికలు అతి తక్కువ మంది ఉంటారు. చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఈ యువతి ఆర్మీపై మక్కువతో ఎన్‌సీసీలో చేరింది. అక్కడ కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని ప్రతిభ చూపుతూ ఊటీలో జరిగే ట్రెక్కింగ్ శిబిరానికి ఎంపికైంది. ఈ శిబిరానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 310 మంది పాల్గొన్నారు. ఇందులో ఆంధ్రా బృందం తరఫున ప్రాతినిధ్యం వహించిన నాగమణి 6,553 అడుగుల ఎత్తున్న కొండపై లక్ష్యాన్ని అతి తక్కువ సమయంలో చేరుకొని ప్రశంసాపత్రాన్ని పొందింది. అక్కడ విభిన్నమైన వాతావరణం, విపరీతమైన చలి వంటి ప్రతికూలతలు ఉన్నా వాటిని అధిగమించి ధైర్యంగా లక్ష్యాన్ని చేరుకుంది నాగమణి బృందం. అంతే కాదు చదువులోనూ ఇదే స్ఫూర్తితో రాణిస్తుంది. భవిష్యత్తులో ఎస్సైగా ఎంపికవ్వాలనేది తన లక్ష్యమంటుంది ఈ యువతి.


Date : 26/12/2022 EditionName : ANDHRA PRADESH( BAPATLA ) PageNo :

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)



వాలీబాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

## జేఎన్టీయూ వాలీబాల్ జట్టుకు సిఈసి విద్యార్థి ఎంపిక

శ్రీపత్రిక, చీరాల

జేఎన్టీయూ కాకినాడ వాలీబాల్ జట్టుకు చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కే .సాయితేజరెడ్డి ఎంపికయ్యారు. నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఎంపిక పోటీలలో 8 జిల్లాల నుంచి 157 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో బెస్ట్ స్ట్రైకర్ గా సాయి తేజ రెడ్డి ఎంపికయ్యారు. ఎంపికైన జేఎన్టీయూ జట్టు చెన్నైలోని ఎస్ఆర్ఎం కళాశాలలో ఈనెల 23 నుంచి 27 వరకు జరిగే దక్షిణ భారత విశ్వవిద్యాలయాల పోటీలలో పాల్గొంటుందని పిడి శ్రీనివాసరావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారుడిని కళాశాల కార్యదర్శి కే.రవికుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ పొగడదండ రవి కుమార్, అధ్యాపకులు అభినందించారు.

# జేఎన్‌టీయు వాలీబాల్ జట్టుకు సీఈసీ విద్యార్థి ఎంపిక

**చీరాల టౌన్, డిసెంబరు 17, ప్రభాతవార్త**



జేఎన్‌టీయు కాకినాడ వాలీబాల్ జట్టుకు చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కే.సాయి తేజరెడ్డి ఎంపికయ్యారు. నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఎంపిక పోటీల్లో 8 జిల్లాల నుంచి 157 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో బెస్ట్ స్ట్రైకర్‌గా సాయి తేజరెడ్డి ఎంపికయ్యారు. ఎంపికైన జేఎన్‌టీయు జట్టు చెన్నైలోని ఎస్‌ఆర్‌ఎం కళాశాలలో ఈనెల 23 నుంచి 27వరకు జరిగే దక్షిణ భారత విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొంటుందని పీడీ శ్రీనివాసరావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను కళాశాల కార్యదర్శి కే.రవికుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్, అధ్యాపకులు అభినందించారు.

## సీఈసీలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**వేటపాలెం, న్యూస్ 99**

చీరాల ఇంజనీరింగ్ కళాశాలలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కళాశాల వసతి గృహం-3లో శనివారం ముందస్తు క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరమని, దాని ద్వారానే మనిషి సన్మార్గంలో నడవగలుగుతారని తెలిపారు. అనంతరం సీఈసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రవికుమార్ తో కలిసి కేక్ కత్తిరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జాయింట్ ఐజి టి. సరోజ, ఏఎస్‌డబ్ల్యూ యువస్వరూప, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి

7

ఆదివారం 4 డిసెంబరు 2022


# సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-చీరాల**

చీరాల ఇంజనీరింగ్ కళాశాలలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కళాశాల వసతి గృహంలో శనివారం సాయంత్రం ముందస్తు క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ టి శ్రీనివాసన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరమని, దాని ద్వారానే మనిషి సన్మార్గంలో నడవగలుగుతారని తెలిపారు. అనంతరం సీఈసీ ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్‌తో కలిసి కేక్ కత్తిరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జాయింట్ ఐజి టి సరోజ, ఏఎస్‌డబ్ల్యూ యువస్వరూప, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

# ఉత్సాహంగా ఎన్‌సీసీ డే వేడుక



చీరాల, మేజర్ న్యూస్: ఎన్‌సీసీ డే వేడుకను ఆదివారం స్థానిక చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ పొగడదండ రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా తయారు చేసిన కేక్‌ను కట్ చేసి ఎన్‌సీసి విద్యార్థులందరికీ పంచిపెట్టారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్‌సీసీలో అలవర్చుకున్న క్రమ శిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు జీవితంలో ఎదగటానికి ఎంతో ఉపయోగ పడతాయని సూచించారు. అనంతరం ఎన్‌సిసిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ హెచ్‌వోడి బషీర్, భూమి రెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్ హరీష్, ఎన్‌సీసీ క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్‌లో సీఈసీ విద్యార్థికి స్వర్ణ పతకం

చీరాల, మేజర్ న్యూస్: ఎన్‌సిసి ఇంటర్ గ్రూపు వాలీబాల్ పోటీల్లో చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఐ లీలా ప్రసాద్ తన ప్రతిభను చాటి బంగారు పతకం సాధించి నట్లు ప్రిన్సిపాల్ పి రవికుమార్ తెలిపారు. స్థానిక సీఈసీ



కళాశాల ఆవరణంలో విద్యార్థి లీలాప్రసాద్‌ను మంగళవారం ప్రిన్సిపాల్ రవికుమార్ తదితరులు అభినందించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేది నుంచి 14వ తేది వరకు కావలి ఎన్‌సిసి ఇంటర్ గ్రూపు పోటీలు నిర్వహించగా 23వ ఆంధ్ర బెటాలియన్ తరఫునా చీరాల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి లీలాప్రసాద్ హాజరై ప్రతిభను చాటాడని తెలిపారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థులు వరుసగా రెండు పతకాలు సాధించడం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో హెచ్‌వోడి బషీర్, సూర్యనారాయణ, ఎన్‌సిసి అధికారి హరీష్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

## బంగారు పతకం సాధించిన సీఈసీ విద్యార్థి

**విశాలాంధ్ర-చీరాల** : ఎన్సిసి వాలీబాల్ క్రీడల్లో చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఐ లీలా ప్రసాద్ బంగారు పతకం దక్కించుకున్నాడు. నవంబర్ ఏడు నుంచి 14 వరకు కావలిలో ఎన్సీసి ఇంటర్ గ్రూప్ వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల నుంచి బెటాలియన్ల తరపున క్రీడాకారులు పాల్గొన్నారు. 23 ఆంధ్ర బెటాలియన్ తరపున చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన



ప్రసాద్ పాల్గొన్నారు. ఈ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలవడంతో ప్రసాద్కు బంగారు పతకం దక్కింది. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ ఎన్సిసిలో తమ విద్యార్థులు వరుసగా పథకాలు సాధించటం హర్షనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఎన్సీసీకి కేరాఫ్ అడ్రస్గా చీరాల ఇంజనీరింగ్ కాలేజీని నిలుపుతామని తెలిపారు. విద్యార్థులు ఎన్సిసిలో రాణించటానికి అన్ని విధాల తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్వోడీలు బషీర్, సూర్యనారాయణ ఎన్సిసి అధికారి హరీష్ పాల్గొన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

## ట్రెక్కింగ్ క్యాంపులో సీఈసీ విద్యార్థిని ప్రతిభ

శ్రీచక్ర, చీరాల



ట్రెక్కింగ్ క్యాంపు లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపల్

అఖిలభారత ఎన్సిసి ట్రెక్కింగ్ (కొండలు ఎక్కటం) క్యాంపులో చీరాల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకుంది. అక్టోబర్ 24 నుంచి ఈ నెల 4 వరకు తమిళనాడులోని ఊటీలో ఆల్ ఇండియా గర్ల్స్ ట్రెక్కింగ్ ఎక్స్పెడీషన్ క్యాంపు జరిగింది. ఇందులో 23 ఆంధ్ర బెటాలియన్ నుంచి సీఈసీ విద్యార్థిని ఎం.నాగమణి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె చూపిన ప్రతిభకు అధికారులు ప్రశంసా పత్రంతో పాటు మెడల్ ను బహూకరించారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.రవికుమార్ , ఆచార్యులు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎంతో సాహసోపేతమైన క్రీడ అయినటువంటి కొండలు ఎక్కటంలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి నిర్దేశిత సమయంలోపు లక్ష్యాన్ని పూర్తి చేయటం అభినందనీయమన్నారు. బాలికలు కూడా అన్ని రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. సాహసోపేతమైన క్రీడల్లో జాతీయ స్థాయిలోకళాశాలకు చెందిన విద్యార్థిని ప్రతిభ చూపటం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈసిహెచ్ఓడి షేక్ బషీర ఎన్సిసి అధికారి హరీష్ పాల్గొన్నారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

## విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

శ్రీపత్ర, చీరాల

విద్యార్థులు దేశానికి వెన్నెముకని ఆ విద్యార్థులను సక్రమమైన మార్గంలో నడిపిస్తే దేశం అభివృద్ధి చెందుతుందని భావించి తన చివరి శ్వాస వరకు అదే మార్గంలో పయనించిన గొప్ప వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, ఆచార్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం కష్టపడి ఉన్నత స్థానానికి ఎదిగారన్నారు. లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడితే ఎవరైనా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు అనటానికి కలాం జీవితమే నిదర్శనం అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగంలో దేశాన్ని ప్రపంచంలోనే ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన ఘనత కలాంకి దక్కిందన్నారు. రాష్ట్రపతిగా తనదైన ముద్ర వేసి అందరి మన్ననలను చూరగొన్నారని కొనియాడారు. విద్యార్థులు కలాంను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీలు బషీర్, రాజ్ కుమార్, గంగాభవాని, ప్లేస్మెంట్ ఆఫీసర్ బాజీ, ఆచార్యులు, సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రవి కుమార్

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)

# సంస్కృతిని తెలిపేవే పండుగలు



**విశాలాంధ్ర-చీరాల:** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబింపజేసేవే పండుగలని చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ అన్నారు. శరన్నవరాత్రులు పురస్కరించుకొని శనివారం కళాశాలలో పండగ విశిష్టతను తెలిపేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ఎంతో గొప్పదని, అంత గొప్ప వారసత్వాన్ని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే పండుగ దసరా అని అన్నారు. ఆచార్యులు,సహాయ ఆచార్యులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో యోగా దినోత్సవ వేడుకలు

యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ప్రత్యేక యోగా క్లాసులు నిర్వహించారు. యోగా నిపుణుడు శివకోటేశ్వరరావు యోగాసనాల వల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరించి వారి చేత ఆసనాలు వేయించారు. ఒత్తిడి తొలిగిపోయి మానసిక ప్రశాంతతను యోగా ద్వారా పొందవచ్చునన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పాగడ దండ రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

Posted at 7:35 PM / 14 of 167 Top Stories today

1 1 0

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)



ఈనాడు

epaper.eenadu.net


## పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

**చీరాల అర్బన్, న్యూస్‌టుడే:** ఆల్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు తమ కళాశాలలో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న డి.అపర్ణ ఎంపికైనట్లు చీరాల ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు డాక్టరు పాగడ దండ రవికుమార్ తెలిపారు. ఇటీవల జేఎన్‌టీయూ కాకినాడలో జరిగిన పోటీల్లో 80 కిలోల విభాగంలో ప్రతిభ కనబరిచిందని, ఈ నెల 21 నుంచి రాజస్థాన్‌లో జరిగే అఖిలభారత పోటీలకు హాజరుకానుందని చెప్పారు. గురువారం కళాశాలలో క్రీడాకారిణి అపర్ణను ఫిజికల్ డైరెక్టరు కె.శ్రీనివాసరావు, స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు వి.రాజ్‌కుమార్, జగదీష్, వివిధ విభాగాధిపతులు అభినందించారు.



అపర్ణను అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు


Date : 08/04/2022 EditionName : ANDHRA PRADESH( YSR, BAPATLA )

PageNo :

# ఆలిండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు సీఈసీ విద్యార్థిని

చీరాల అర్బన్: ఆలిండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు చీరాల ఇంజినీరింగ్ కాలేజీలో ఈసీఈ చదువుతున్న డి.అపర్ణ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వి.రవికుమార్ గురువారం తెలిపారు. జె.ఎన్.టి.యూ నిర్వహించిన మహిళా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో యూనివర్సిటీ పరిధిలోని ఎనిమిది జిల్లాల నుంచి 78 మంది మహిళలు పాల్గొన్నారన్నారు. 80 కేజీల విభాగంలో ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న డి.అపర్ణ పోటీలకు ఎంపికైనట్లు యూనివర్సిటీ నుంచి సమాచారం అందిందన్నారు. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు రాజస్థాన్‌లోని రాజస్థాన్ విద్యాపీఠంలో జరిగే పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.



**విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్**

విద్యార్థినిని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్ వి.రాజ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు అభినందించారు.

# CHIRALA ENGINEERING COLLEGE

*Where Professionalism Speaks*

(Sponsored by G.S.R. & T.S.R. Educational Society, Approved by AICTE - New Delhi, Affiliated to JNTU - Kakinada, Awarded 'A' Grade by APSCHE, An ISO 9001:2008 Certified Institution)


## ఇతిహాసాల్లోనూ సైన్స్ గురించి తెలుపబడింది



